## 23న హెచ్ఆర్సీఐ రాష్ట్రస్థాయి సమావేశం



మాట్లాడుతున్న బేతి తిరుమల్ రావు

మంచిర్యాల అర్బన్, జూన్ 20 : మంచిర్యాలలోని నార్తిన్ స్టార్ హోటల్ సమావేశ హాల్లో ఈ నెల 23న హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రాష్ట్రస్థాయి సమావేశం, జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మంద నర్సింహా రావు, సౌత్ ఇండియా అధ్యక్షుడు బెల్లపు హరిప్రసాద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బీర్పూర్ రఘుపతిరావు హాజరవుతారని పేర్కొన్నారు. హెచ్ఆర్సీఐ జాతీయ కార్యవర్గ సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి పలు రాష్ట్రాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరవుతాని తెలిపారు. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై చర్చించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపై తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## బస్టాండ్లో మహిళల హంగామా

- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియో



గొడవ పడుతున్న మహిళలు

మంచిర్యాల అర్బన్, జూన్ 20 : మంచిర్యాల ఆర్టీసీ బ స్టాండ్లో గురువారం ఇద్దరు గుర్తుతెలియని మహిళలు హం గామా సృష్టించారు. జుట్లు పట్టుకొని గొడవకు పాల్పడ్డా రు. ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. అందులో ఓ మహిళ బ్యాగును తీసుకొని వెళ్లే ప్రయత్నం చేయగా, మరో మహిళ ఆ బ్యాగును లాగే ప్రయత్నం చేస్తున్నట్లు ఆ వీడియోలో కనిపిస్తున్నది. వారు ఎందుకు గొడవపడ్డారన్నది ప్రయాణికులకు కూడా అర్థం కాలేదు. అంత గొడవ జరుగుతున్నా ఆర్టీసీ అధికారులు గానీ, సిబ్బంది గానీ ఎవరూ అక్కడికి రాలేదు. స్థానికులు సైతం ఫోన్లో వీడియోలు తీశారే తప్ప గొడవను ఆపే ప్రయత్నం చేయలేదు. పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. గొడవ అయిపోయి ఇద్దరు మహిళలు ఎవరి దారినవారు వెళ్లిపోయారు. వారం క్రితం పార్కింగ్ విషయంలో ఆర్టీసీ కంట్రోలర్పై మందమర్రికి చెందిన ఇద్దరు దంపతులు దాడికి దిగారు. బస్టాండ్ ప్రాంగణంలో ఇలాంటి గొడవలు తరుచూ జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి, గొడవలు జరుగకుండా చూసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## విద్యుత్ సరఫరాపై అప్రమత్తంగా ఉండాలి

దండేపల్లి, జూన్ 20 : విద్యుత్ సరఫరాపై అప్రమత్తంగా ఉంటూ, వినియోగదారులకు నాణ్యమైన కరెంట్ అందేలా చూడాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్(ఎస్ఈ) శ్రావణ్కుమార్ సిబ్బందికి సూచించారు. దండేపల్లి మండలంలోని వెల్గనూర్, గూడెం సబ్స్టేషన్లను బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. వర్షాకాలం దృష్ట్యా ముందుస్తు లూజ్ లైన్లు సరిచేసుకోవాలన్నారు. వినియోగదారులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం సబ్స్టేషన్లోని లాగ్బుక్స్, తదితర రికార్డులను పరిశీలించారు. మంచిర్యాల డీఈ కైసర్, లక్షెట్టిపేట ఏడీఈ ప్రభాకర్రావు, ఏఈ రాజనర్సు, సిబ్బంది ఉన్నారు.

## రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

దండేపల్లి, జూన్ 20 : రాష్ట్రంలో బీసీ జనగణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డెపల్లి మనోహర్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తహసీల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందించారు. బీసీ డిక్లరేషన్ పేరిట రాష్ట్రంలోని బీసీ ప్రజలకు కులగణన చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలి డిమాండ్ చేవారు. బీసీ ఐక్య వేదిక నాయకులు ఓడ్నాల శంకర్, బొలిశెట్టి లక్ష్మీనారాయణ, శంకరయ్య, శ్రీధర్, వెంకటపతి, శ్రీనివాస్, సత్యం, గంగన్న, సత్తయ్య, శేఖర్, వెంకటేశ్, రాజు ఉన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మంచిర్యాలటౌన్, జూన్ 20 : ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ తిరిగి ప్రారంభమైంది. బుధవారం నుంచి ప్రతీరోజూ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో ఎవరికైనా పథకాలు అమలులోకి రాకుంటే పాత దరఖాస్తుఫారంతోపాటు, సరైన పత్రాలు తీసుకువచ్చి సమర్పించాలని సూచించారు. కాగా, దరఖాస్తులు అందించేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. తప్పనిసరిగా ఆధార్, రేషన్కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, గ్యాస్ బుక్, కరెంట్ బిల్ జిరాక్స్ తీసుకురావాలని అధికారులు సూచిస్తున్నారు.

## గ్రామాల్లో అదనపు కలెక్టర్ పర్యటన

కాసిపేట, జూన్ 20 : కాసిపేట మండలంలోని కోనూర్, వెంకటాపూర్, సోనాపూర్ తాటిగూడ గ్రామ పంచాయతీల్లో గురువారం మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహుల్ పర్యటించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ముందుగా ఆయా పాఠశాల్లో నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో కే నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు రాము, మానస, మౌనిక, దీప్తి, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**WANTED TEACHERS**

We require Teachers to teach 8th, 9th & 10th Classes **Hindi.** Attractive salary will be offer for right candidate.

**Vishwa Bharathi High School**
NTPC, RAMAGUNDAM
**Cell: 998 998 9492**

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**బజార్ రోడ్ బెల్లంపల్లి శాఖ (20120), మంచిర్యాల జిల్లా**

**ఆస్తుల ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద బ్యాంక్కు తనఖా పెట్టిన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి ద్వారా **ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అది** ప్రాతిపదికన నిర్వహించబడును. **రుణ ఖాతా నం: 36964239139 (TL). రుణగ్రహీత: రోహిత్ తాడిశెట్టి, ప్రొప్రైటర్: M/s లైలాక్ కాఫీ లాంజ్,** ఇం.నం. 12-2-36, హనుమాన్ బస్తీ, బెల్లంపల్లి-504251. **హామీదారులు: శ్రీ సయ్యద్ వాజిద్ అలీ, శ్రీమతి కైసర్ బేగం సయ్యద్,** ఇరువురి నివాసం: ఇం.నం. 26-6-27/1, అంబేద్కర్ నగర్, రాగదంబల బస్తీ, బెల్లంపల్లి-504251.

**బకాయి మొత్తం: 20-07-2019 నాటికి రూ.9,78,478/- (తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు 21-07-2019 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.

**ఆస్తుల వివరణ**

**ఆస్తి-1: శ్రీమతి కైసర్ బేగం సయ్యద్ భర్త శ్రీ సాజిద్ పాషా అలీ** పేరునగల మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి టౌన్ మరియు మండలం, అక్కెనపల్లి గ్రామం వద్దగల 200 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం ఏరియా, ప్లాట్ నం.20, సర్వే నం. 9/1A కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.9, **దక్షిణం:** ప్లాట్ నం.21 (ఇం.నం. 26-270/1 సమీపాన), **తూర్పు:** రోడ్, **పడమర:** ప్లాట్ నం. 19 & 10.

**ఆస్తి-2: శ్రీ వాజిద్ అలీ సయ్యద్ తండ్రి శ్రీ సర్వార్ అలీ సయ్యద్** పేరునగల మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి టౌన్ మరియు మండలం, అక్కెనపల్లి గ్రామం వద్దగల 200 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం ఏరియా, ప్లాట్ నం.9, ఇం.నం. 26-2-70/1 సమీపాన, సర్వే నం. 9/1A కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం.20, **తూర్పు:** రోడ్, **పడమర:** ప్లాట్ నం. 10.

**రిజర్వు ధర: రూ.9,00,000/-; బయానా: రూ. 90,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-**
**ఇ-వేలం తేది మరియు సమయం: 20-07-2024; మ.12.00 గం. నుండి మ. 3.00 గం. వరకు**
**(ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులలో)**

**బయానా మరియు డాక్యుమెంట్ల దాఖలుకు ఆఖరి తేది 19-07-2024 సమయం: సా.4.00 గం.కు**

బయానాను ఇ-వేలం మొత్తం కొరకు **SBI, బజార్ రోడ్ బెల్లంపల్లి శాఖ, మంచిర్యాల డిస్ట్రిక్ట్** పేరున DD/BC ద్వారా చెల్లించాలి. బిడ్డర్లు తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు **M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com** పై లభించే ఇ-వేలం యొక్క సవివరమైన నియమనిబంధనలను గమనించవలసిందిగా సూచించడమైనది. మొబైల్ నం. +91-9948182222.

ఆస్తిని తనిఖీ చేయుటకు ఆసక్తిగల దరఖాస్తుదారులు సోమవారం నుండి శనివారం వరకు పని రోజులలో కార్యాలయ వేళలలో **బి.సత్యం, సెల్: 7288816888** పై సంప్రదించవచ్చును.

తేది: 14-06-2024, ప్రదేశం: బెల్లంపల్లి — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# 'నులి'ని నిర్మూలించాలి

- అందుకు అందరూ కృషిచేయాలి
- వైద్యాధికారులు, ఉపాధ్యాయుల సూచన
- మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

పిల్లల్లో నులి పురుగులను నిర్మూలించాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-19 ఏండ్లు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. నులి పురుగులు పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతాయని, నివారణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని పలువురు వివరించారు. ప్రతీ ఆరు నెలలకోసారి నిర్వహించే మాత్రల పంపిణీ పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతగానో మెరుగుపడుతుందని, ప్రతీ విద్యార్థికి అందంచాలని సూచించారు.

- తాండూర్/దండేపల్లి/వేమనపల్లి/చెన్నూర్/కోటపల్లి/దహెగాం/మంచిర్యాల అర్బన్/లక్షెట్టిపేట/కాసిపేట/జన్నారం/హాజీపూర్/మందమర్రి/కాసిపేట(బెల్లంపల్లి)/కన్నెపల్లి/పెంచికల్ పేట్/సిర్పూర్(టీ)/ఆసిఫాబాద్ టౌన్/జైనూర్/కెరమెరి, జూన్ 20



తాండూర్ : కేజీబీవీలో మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్వో రవికిరణ్



పెంచికల్పేట్ : జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఎంపీడీవో ఆల్బర్ట్

- తాండూర్ పీహెచ్సీ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలు, కేజీబీవీలో డాక్టర్ రవికిరణ్, ఎంపీవో సత్యనారాయణతో కలిసి డిప్యూటీ డీఎంహెచ్వో రవికిరణ్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో రమేశ్, సీహెచ్వో శ్రీనివాస్, కేజీబీవీ ఇన్చార్జి ఎస్వో సుమన చైతన్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు శోభ, పారిజాత, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
- దండేపల్లి మండలంలోని తాళ్లపేట జడ్పీ ఉన్నత, మోకాసిగూడలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాళ్లపేట పీహెచ్సీ వైద్యాధికారి క్రాంతి కుమార్ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. హెచ్ఎం సుదర్శన్, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.
- వేమనపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఎంఎల్హెచ్పీ తేజస్విని, ఏఎన్ఎం కళావతి, ఆశ కార్యకర్త ఉదయ, సాధుల ఉపాధ్యాయులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.
- చెన్నూర్ పట్టణంలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మున్సిపాల్ చైర్పర్సన్ అర్చనాగిల్డా, వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్ రేవెల్లి మహేశ్, డాక్టర్లు కృష్ణతేజ, రామకృష్ణ, ఎంపీహెచ్ఈవో జగదీష్, సబ్ యూనిట్ అధికారి పుట్ట సత్తయ్య, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
- కోటపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
- దహెగాం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీని ఇన్చార్జ్ వైద్యాధికారి అశ్విని ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో మాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పావణి, హెచ్వీ పద్మ, ఎంపీహెచ్ఎస్ వెంకన్న, ఎంఎల్హెచ్పీ కీర్తి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
- మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ-3 అంగన్వాడీ కేంద్రంలో టీచర్ ఎన్ పద్మ పిల్లలకు మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం సహాయకురాలు లత, తదితరులు పాల్గొన్నారు.
- లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య విద్యార్థులకు మాత్రలను అందజేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులందరికీ మాత్రలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఫయాజ్ఖాన్, ఆర్బీఎస్కే వైద్యులు శరత్, గౌరీశంకర్, సబియా సుల్తానా, మండల విద్యాధికారి కాసుల రవీందర్, హెచ్ఈ అల్లాడి శ్రీనివాస్, హెచ్ఈవోలు నాందేవ్, లక్ష్మణస్వామి, సూపర్వైజర్ మార్త, హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్, కౌన్సిలర్ మెట్టు కళ్యాణిరాజు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.
- కాసిపేట మండలంలోని ఆయా పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు మాత్రలను పంపిణీ చేశారు. మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- జన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల హైస్కూల్లోని విద్యార్థులకు డాక్టర్ ఉమశ్రీ ఆధ్వర్యంలో మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీడీవో శశికళ, మధుసూదన్రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- హాజీపూర్ మండలం రాపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ మందపెల్లి స్వర్ణలత విద్యార్తులకు మాత్రలు అందించారు. మండలంలో 8,694 మంది చిన్నారులకు గాను 7,132 మందికి మాత్రలు అందించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు లహరి తెలిపారు. 82 శాతం లక్ష్యాన్ని సాధించినటుల వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- మందమర్రి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలతో పాటు మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో వైద్య సిబ్బంది విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రమేశ్, సీహెచ్వో గంగాధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.
- బెల్లంపల్లి పట్టణంలో బ్రాంచ్ హై స్కూల్లో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ విద్యార్థులకు మాత్రలు వేశారు. డిప్యూటీ డీఎంహెచ్వో రవి కిరణ్, డాక్టర్ సుచరిత, డాక్టర్ సౌజన్య, పీహెచ్ఎం మధు, సీహెచ్వో రవీందర్, ఆర్బీహెచ్కే బృందం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- కన్నెపల్లి జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు ఎంపీపీ మాధవరపు సృజననర్సింగరావు మాత్రలను వేశారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- పెంచికల్పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వైద్యాధికారి హర్షిన్తో కలిసి ఎంపీడీవో ఆల్బర్ట్ విద్యార్థులకు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- లోనవెల్లి పీహెచ్సీ ఆధ్వర్యంలో సిర్పూర్(టీ) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల మరియూ బాలుర పాఠశాలలో విద్యార్థులకు వైద్యురాలు నవత, ఎంపీపీ ఈర్త సత్యనారాయణ మాత్రలు అందించారు. వైద్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- ఆసిఫాబాద్ టౌన్, జూన్ 20 : మండలంలోని చిర్రకుంట ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు వేశారు.
- జైనూర్ ప్రభుత్వ కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా.జితేందర్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, హెచ్ఈవో దిలీప్, హెచ్ఎఆర్. విజయ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.
- కెరమెరి జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు మోడి, హట్టి ఆశ్రమ ఉన్నత పాఠశాల్లో నులి పురుగు నివారణ మందులు పంపిణీ చేశారు. పీహెచ్సీ సూపర్ వైజర్ లక్ష్మీకాంత, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు యోగా దినోత్సవం



చెన్నూర్లోని కేంద్రంలో ధ్యానం నేర్చుకుంటున్న చిన్నారులు

చెన్నూర్ టౌన్, జూన్ 20 : యోగా అంటే.. వ్యాయామం, సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం. ఇది హిందుత్వ, ఆధ్యాత్మిక సాధనల్లో ఒక భాగం. సమాజానికి ఏదైనా సేవ చేయాలనే సత్సంకల్పంతో.., సొంతలాభం కొంతమానుకొని పొరుగువారికి తోడ్పడవోయి.. అనే గురజాడ అప్పారావు మాటలు అక్షర సత్యాలు చేస్తున్నారు చెన్నూర్కు చెందిన మంచాల పద్మజ. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పలువురు ఆమె సేవలను కొనియాడుతూ.. అభినందిస్తున్నారు. చెన్నూర్ మండలకేంద్రంలోని పుప్పాల హనుమాన్ వీధికి చెందిన మంచాల రాజబాబు సతీమణి మంచాల పద్మజ.. మహిళలకు, పిల్లలకు ఉచితంగా యోగా, ధ్యానం, సత్సంగం, మంచి విషయాలు నేర్పిస్తూ మార్గదర్శిగా నిలుస్తున్నారు. పుప్పాల హనుమాన్, యోగా, ధ్యానకేంద్రం ద్వారా నాలుగేండ్లుగా వేసవి సెలవుల్లో, ప్రతి రోజూ సమయానుకూలంగా వారి విద్యార్థినీ, విద్యార్థులకు అత్యంత విలువైన సంస్కారం నేర్పిస్తున్నారు. శ్రీమతి ఇప్ప రజిత సహకారంతో మహిళలు, పిల్లలకు ఉదయం, సాయంత్రం ఉచితంగా యోగా నేర్పిస్తున్నారు. ఈ యోగ కేంద్రాన్ని మంచిర్యాలకు చెందిన ప్రముఖ యోగా నిపుణురాలు శ్రీమతి పోటు సమీర పలుమార్లు సందర్శించారు. చిత్తు కాగితాలతో అద్భుతమైన కళాఖండాలు పిల్లల చేతుల్లో రూపుదిద్దుకున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, పట్టణ ప్రజలు పద్మజను ప్రశంసిస్తున్నారు.

### 'నా కోసం సమాజం కోసం యోగా'..

నస్పూర్,జూన్ 20 : నా కోసం సమాజం కోసం యోగా అనే నినాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆయుర్వేద ఆసుపత్రుల్లో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

### ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో యోగా సేవలు..

మంచిర్యాల అర్బన్, జూన్ 20 : జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో యోగా సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. యోగా కార్యక్రమాల గురించి ఆయుష్మాన్ ఆరోగ్య, ప్రాథమిక ఆరోగ్య, ఉప కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, యువత, విద్యార్థులను ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు.

### ముందస్తు యోగా దినోత్సవ వేడుకలు..

మంచిర్యాల అర్బన్, జూన్ 20 : పట్టణంలోని మైత్రీ యోగా ప్రకృతి చికిత్సా కేంద్రంలో గురువారం ముందస్తు యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ కేంద్రం నిర్వాహకులు డా సుకుమార్, డా సమీర వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయిస్తూ వాటి ప్రయోజనాల గురించి తెలిపారు. అనంతరం యోగా టీచర్లుగా సేవలందిస్తున్న పలువురిని సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ, చర్మవ్యాధి నిపుణులు సూర్యానారాయణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గుండ సుధాకర్, హైటెక్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తినేని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో వీధి దీపాల ఏర్పాటు

- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

భీమారం, జూన్ 20 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 'వీధి దీపాలు ఏర్పాటు చేయండి' అని ఈ నెల 18న 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు కార్యదర్శి శ్రీనివాస్ గురువారం ఉదయం సిబ్బందితో కలిసి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. కాగా, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఒకరి ఆత్మహత్య

సీసీసీ నస్పూర్, జూన్ 20 : స్కూల్కు వెళ్లి వస్తుండగా, పుస్తకాలు ఎక్కడో పడిపోవడంతో కొడుకు రెడ్డి సాయిచరణ్(15)ను తండ్రి మందలించడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ మున్సిపాలిటీ పరిధి సంఘమల్లయ్యపల్లెకు చెందిన రెడ్డి శ్రీనివాస్-అనూష దంపతుల పెద్ద కొడుకు సాయిచరణ్ సీసీసీ నస్పూర్లోని ఓ ప్రైవేట్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. సైకిల్పై స్కూల్కు వెళ్లి వస్తుండగా, పుస్తకాలు ఎక్కడో పడిపోయాయి. ఈ విషయమై తండ్రి శ్రీనివాస్ మందలించాడు. మనస్థాపానికి గురైన సాయిచరణ్ ఇంట్లో ఉరేసుకున్నాడు. పోలీసులు వచ్చి, వివరాలు సేకరించారు. తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## జీలుగ విత్తనాల పంపిణీ

మందమర్రి, జూన్ 20 : మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ ఏరియాలో గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద గురువారం మండల రైతులకు ఎంపీపీ గుర్రం మగ జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు జీలుగ విత్తనాలను సరఫరా చేసినట్లు, ఇప్పటి వరకు 369 జీలుగ విత్తనాల బస్తాలను అందించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు సంగ వెంకటేశ్, రైతులు శ్రీనివాస్ గౌడ్, శేఖర్, బాణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణ

కాసిపేట(బెల్లంపల్లి), జూన్ 20 : బెల్లంపల్లి పట్టణంలో అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ కార్యకలాపాలపై గురువారం శిక్షణ తరగతులను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో కొత్త పాఠ్యంశాలు, ఈసీసీఈ ఇంపార్టెన్స్, పిల్లల హాజరు పెంపు, బడిబాట నిర్వహణ, జూలై కార్యక్రమాల గురించి వివరించినట్లు బెల్లంపల్లి సీడీపీవో ఉమాదేవి తెలిపారు.

## ఆయిల్ పామ్ తోటల పరిశీలన

చింతలమానేపల్లి, జూన్ 20 : మండలంలోని డబ్బా, గంగాపూర్ గ్రామాల్లో ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎం వెంకటేశం పరిశీలించారు. వారి వెంట హార్టికల్చర్ అధికారి శాంతిప్రియ, శ్రీనివాస్, అశోక్గౌడ్, రామచంద్ర, రైతులు పాల్గొన్నారు.

## 'మా తోట' ద్వారా రైతులకు లాభాలు

జైనూర్ జూన్ 20 : మా తోట కార్యక్రమం ద్వారా రైతులకు అనేక లాభాలున్నాయని నాబార్డ్ డీడీఎం వీరభద్రం అన్నారు. గురువారం జైనూర్లోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో అవగాహన కల్పించారు. మామిడి మొక్కలు, ఆవులు, మేకలు పెంపకం, బావుల తవ్వకం చేపట్టవచ్చున్నారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వీరభద్రం సీసీవో సిబ్బంది లక్ష్మీరమణ, నగేశ్, అశోక్, మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకరణ

రెబ్బెన, జూన్ 20 : రెబ్బెన మండలంలోని నవేగాం ప్రభుత్వ పాఠశాల ప్రైమరీ స్కూల్ హెచ్ఎంగా(పీఎస్) బత్తుల సదానందం గురువారం బాధ్యతలు స్వీకరించారు. రెబ్బెన మండలం లోని మన్నెగూడెంలోని ప్రైమరీ స్కూల్లో విధులు నిర్వహించి ఉద్యోగోన్నతిపై వచ్చారు.

## సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి

కోటపల్లి, జూన్ 20 : రైతులు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ హైదరాబాద్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బోయిని నర్సింహులు సూచించారు. నాగంపేటలో మాట్లాడుతూ.. కోటపల్లి, నాగంపేట, కొండంపేట గ్రామాల్లోని నీటి కుంటలను పునరుద్ధరించి, సామర్థ్యాన్ని 40 నుంచి 60 శాతానికి పెంచినట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా నీటి వనరులను ఒడిసిపట్టి, పంటలకు వినియోగించడం ద్వారా దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. టీపీ వెంకటకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## హోటళ్లలో తనిఖీలు

చెన్నూర్, జూన్ 20 : పట్టణంలోని పలు హోటళ్లలో గురువారం మున్సిపాల్ కమిషనర్ గంగాధర్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. గజానంద్ స్వీట్ హౌజ్లో నిర్ణీత కాలం ముగిసిన చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్, బిస్కట్లు అమ్ముతున్నట్లు గుర్తించారు. దీంతో యజమానికి రూ.3వేల జరిమానా విధించినట్లు కమిషనర్ తెలిపారు. మున్సిపాల్ సిబ్బంది శ్రావణ్కుమార్, సదానందం, సమ్మయ్య, షేక్ మతీన్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వే పరిశీలన

కోటపల్లి, జూన్ 20 : కోటపల్లి, మల్లంపేట గ్రామాల్లో కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వేను గురువారం ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్, జేఈ బద్రినాథ్ స్వామి పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారుడి వివరాలతో పాటు, ఆధార్, ఇంటి నంబర్లు నమోదు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాజశేఖర్, శ్రీవిద్య పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

కాసిపేట, జూన్ 20 : అదును చూసి పత్తి విత్తనాలు విత్తుకోవాలని కాసిపేట మండల వ్యవసాయాధికారిని దేవులపల్లి వందన రైతులకు సూచించారు. గురువారం కాసిపేట మండలంలోని వెంకటాపూర్, కొండాపూర్, ముత్యంపల్లి గ్రామాల్లో గురువారం పత్తి పంట వేసే క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కే రమ్య, అంజలి, రైతులు పాల్గొన్నారు

## విద్యా సామగ్రి పంపిణీ

నస్పూర్, జూన్ 20 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడీప బాలుర ఉన్నత పాఠశాలలోని 350 మంది విద్యార్థులకు ఉపాధ్యాయురాలు చట్ట జ్యోతి సోదరుడు రెవరెండ్ఫాదర్ రవికుమార్.. సెయింట్ పెట్రోనెలా పారిష్ సభ్యుల సహకారంతో రూ.5 లక్షల విలువ గల టై, బెల్టు, సాక్స్, షూ, బ్యాగులు అందజేశారు. అలాగే పదో తరగతిలో గ్రేడ్ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.వెయ్యి బహుమతిగా అందించారు. రవికుమార్ను డీఈవో యాదయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి చౌదరి, ప్రధానోపాధ్యాయురాలు సుధ, ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు పనులు కల్పించాలి

వేమనపల్లి, జూన్ 20 : మండలంలోని అన్ని గ్రామాల్లో గల కూలీలకు ఉపాధి పనులను కల్పించాలని ఎంపీడీవో దేవేందర్రెడ్డి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మిషన్ భగీరథ సర్వేను త్వరగా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీవో శ్రీపతి బాపురావు, ఏపీవో సత్య ప్రసాద్, ఈసీ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

తాండూర్, జూన్ 20 : తాండూర్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి నివేదికలతో సమావేశానికి హాజరవ్వాలని సూచించారు.

## ప్రభుత్వం పునరాలోచించాలి

చెన్నూర్, జూన్ 20 : రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ ఫిషరీష్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సాధనబోయిన కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సుమారు 5 వేల మత్స్యశాఖ సంఘాలు (4,300 ముదిరాజ్ కులస్తులకు, కేవలం 700 గంగపుత్రులకు) ఉన్నాయన్నారు. ఏక పక్షంగా గంగపుత్రుల కులానికి చెందిన వ్యక్తిని రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్గా నియమించడం వల్ల ముదిరాజ్ కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి పునరాలోచన చేసి, ముదిరాజ్ కులస్తులకు న్యాయం చేయాలని కోరారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

సీసీసీ నస్పూర్, జూన్ 20 : సీసీసీ కార్నర్ వద్ద బస్ షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు నస్పూర్ మున్సిపల్ కమిషనర్కు గురువారం వినతిపత్రం అందజేశారు. పార్టీ నస్పూర్ మండల కార్యదర్శి మిడివెల్లి రాజ్కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాధరచారి, కుమారస్వామి, అరవింద్, అభినవ్, దమ్మాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చెన్నూర్, జూన్ 20 : చెన్నూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ మల్లికార్జున్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు వచ్చి, చెక్కులను తీసుకెళ్లాలని సూచించారు.

## సమస్యలు పరిష్కరించాలి

కాసిపేట(బెల్లంపల్లి), జూన్ 20 : బెల్లంపల్లి మున్సిపల్ పరిధి వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ కోరారు. ఈ మేరకు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందించారు. సరైన రోడ్లు, మంచినీరు, కాలువలు, వీధి దీపాలు, ప్రధాన డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ పంపులు రావడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, మెయిన్ రోడ్లపై నీరు నిలిచి బాటసారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

## ఫీజుల దోపిడీని అరికట్టాలి

నస్పూర్, జూన్ 20 : ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని, నియంత్రణ చట్టం తేవాలని ఏబీవీసీ రాష్ట్ర నాయకులు అజయ్ డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాలలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలు ఇష్టం వచ్చినట్లు ఫీజులు పెంచుతున్నా, అనుమతులు లేకుండా విద్యా సంస్థలు నడుస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు అజయ్, రిషి, రిద్విక్, వర్ధన్, హర్ష, సాయి, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

భీమారం, జూన్ 20 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీవో రాధా రాథోడ్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నర్సరీలో మొక్కలను పంపిణీకి సిద్ధంగా ఉంచాలని, మిషన్ భగీరథ సర్వేను శుక్రవారం వరకు పూర్తి చేయాలని, అంతర్జాతీయ యోగ దినోత్సవంను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

## 'పోలీసుల నైట్హాల్ట్' ప్రారంభం

జన్నారం, జూన్ 20 : మండలంలోని చింతగూడ గ్రామంలో బుధవారం రాత్రి ఎస్ఐ రాజవర్ధన్ ఆధ్వర్యంలో 'పోలీసుల నైట్హాల్ట్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామగుండ సీపీ ఆదేశాల మేరకు ముందుగా చింతగూడలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. యువత గంజాయి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో తనిఖీ

కన్నెపల్లి, జూన్ 20 : కన్నెపల్లి కేజీబీవీని గురువారం ఎంపీపీ మాధవరపు సృజన నర్సింగరావు తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వారి బాగోగులు, హాస్టల్లోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సహకారంతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు.

## 660 కిలోల బెల్లం పట్టివేత

చింతలమానేపల్లి, జూన్ 20 : అక్రమంగా తరలిస్తున్న 660 కిలోల బెల్లాన్ని గురువారం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. మండలంలోని లంబడిహెట్టిలో నాటుసారాయి తయారు చేసేందుకు తయారీదారులు బెల్లంను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. వారికి విక్రయించేందుకు టాటా ఏస్ వాహనంలో బెల్లం రవాణా చేస్తుండగా, లంబడిహెట్టి శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. బెల్లాన్ని స్వాధీనం చేసుకొని, వాహనాన్ని సీజ్ చేసినట్లు, అజ్మీరా సీతారాం, రమేశ్పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నాటుసారా అమ్మినా తయారు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.